ప్రజాశక్తి
మంగళవారం 4 ఏప్రిల్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

కలెక్టర్ దినేష్‌కుమార్‌కు తొలి ఏడాది పూర్తి

- సమస్యలపై అధ్యయనం.. సమీక్షల్లో క్రియాశీలకత
- విపత్తుల్లో జనంతోనే..
- వెలిగొండ పనులపైనా దృష్టి
- యంత్రాంగాన్ని సమన్వయంతో నడిపిస్తూ పాలనాదక్షత



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

కొత్త జిల్లాలు..కొత్త సవాళ్లు..కొత్త పాలనావ్యవహారాలు. ఈ తరుణంలో జిల్లాకు వచ్చిన కలెక్టర్ దినేష్‌కుమార్ ఏడాది పాలన సమర్ధవంతంగా పూర్తిచేసుకున్నారు. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా యంత్రాంగాన్ని నడిపించారు. రాజకీయ వ్యవస్థతోనూ సమన్వయంతో వ్యవహరించారు. సున్నితమైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. కఠినమైన వ్యక్తి అనే పదం వినిపించకుండా నడిచారు. రాష్ట్రంలో సంక్షేమ ఎజండా తప్ప మిగతా అభివృద్ధి పనులు పెద్దగా లేకపోవడంతో సహజంగానే కలెక్టర్లకుసమీక్షల్లో కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం లేకుండా పోయింది. కొన్ని ప్రత్యేక సమస్యలపై దృష్టిసారించి వాటిని పరిష్కారానికి ప్రయత్నాలు చేశారు. ప్రధానంగా ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఓపిగ్గా జనం నుంచి వచ్చే అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు అర్జీలపై సమీక్ష చేస్తూ పెండింగు సంఖ్యను తగ్గించారు. ప్రజా ప్రతి నిధులు కూడా పార్టీలకు అతీతంగానే ఆయన్ను కలుసుకునే అవకాశం కల్పించారు. ఏ సమస్యను

3లో

సాదాసీదా సమీక్ష

- ముందస్తు లేదని స్పష్టం చేసిన సిఎం
- టిక్కెట్లపై స్పష్టత ఇవ్వని అధినేత
- ఉత్కంఠగా వెళ్లి ఉసూరుమంటూ బయటకు



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన గడపగడపకూ సమీక్ష సాధాసీదాగా ముగిసింది. ఎన్నడూలేని విధంగా సాగిందని,ప్రత్యేకత ఏమీలేదని ఎమ్మెల్యేలు చెప్పారు. ఆయన ఉపన్యాసం వినిబయటకు వచ్చేశారు. గతంలోనైనా గ్రేడులు ఇచ్చారు.ఈసారివాటిపైనా గట్టిగా దృషిపెట్టలేదు. సిఎం సమీక్ష అనగానే ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జుల్లో ఉత్కంఠ ఉంటుంది.అందరూ సమీక్షకు హాజరయ్యారు.ఉమ్మడి ప్రకాశంలోని ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు,పార్టీ అధ్యక్షులు వెళ్లారు. ఎంతో ఉత్కంఠతో వెళ్లిన నేతలు సిఎం ఉపన్యాసం విన్నాక ఉసూరుమంటూ బయటకు వచ్చారు. కొన్ని ప్రచారాలకు మాత్రం తెరదించారు. ముందస్తు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ ముందస్తుపైనే ప్రచారాలు తీవ్రంగా సాగుతున్న సంగతి తెలిసిందే. వచ్చేఏడాదిలోనే ఎన్నికలుంటాయని స్పష్టం చేశారు. దీంతో రాజకీయ వర్గాల్లోనూ ఈ అంశంపై తెరపడినట్లేనంటున్నారు. ప్రస్తుత వాతావరణం అనుకూలంగా లేదని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నారా?లేక అసలు ముందస్తు ఆలోచనే లేదని స్పష్టం చేశారా? అనేదీ చూడాలి. ఏదేమైనా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పోటీకి సిద్ధంగా ఉండాలనే భయం ఇపుడు వైసిపి ఎమ్మెల్యేల్లో వీడింది. ఏడాది వరకూ ఎన్నికలు లేనందున ప్రశాంతంగా సాగిపోవచ్చనే భావనలోకి వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపైనా పెద్దగా చర్చలేదని చెబుతున్నారు.ఈ ఫలితాలు మన పనితీరుకు ఏమాత్రం కొలమానం కాదని చెప్పినట్లు సమాచారం. గడపగడపకూ కార్యక్రమాన్ని వచ్చే ఆగస్టులోపు పూర్తిచేయాలని నిర్దేశించారు. గడపగడపకూ తిరిగాల్సిందేనని గట్టిగా చెప్పారని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. బటన్ నొక్కుడు మాత్రం ఆగదని సిఎం జగన్ ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. టిక్కెట్లపై

3లో

ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి-మద్దిపాడు

స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో అంగన్‌వాడీ వర్కర్లు 2, మినీ వర్కర్లు 1, ఆయాలు 20 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సీడీపీఓ పిఆర్ ఇవాంజలిన్ తెలిపారు. మద్దిపాడు మండలంలోని గుండ్లపల్లి-2లో ఓసి అభ్యర్థి, నందిపాడు మినీ కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్ ఎస్‌సి అభ్యర్థులు కావాలని తెలిపారు. మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మద్దిపాడు, ఎస్‌ఎన్ పాడు, చీమకుర్తి మండలాల్లో అంగన్‌వాడీ హెల్పర్లు 20 ఖాళీలు ఉన్నాయని, వాటి భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. వివరాలకు మద్దిపాడు లోని ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

బల్లికురవ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో మంగళవారం ఉదయం 11 గంటలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కులు పంపిణీ చేయనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ చింతల పేరయ్య, వెలుగు ఏపిఎం సురేంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మొత్తం 1097 స్వయం సహాయక గ్రూపులకు రూ.8.15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య హాజరవుతారన్నారు. మండలంలోని స్వయం సహాయక గ్రూపులలోని మహిళలు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

భూముల రీసర్వేతో రైతుకు మేలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

భూముల రీసర్వేతో రైతుకు మేలు జరుగుతుందని రాష్ట్ర అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని పోతవరం గ్రామంలో జగనన్న భూహక్కు భూరక్ష పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గతకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రీసర్వే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తద్వారా హద్దురాళ్లు ఏర్పాటు చేసి జగనన్న శాశ్వత భూమి హక్కు భూరక్ష కల్పిస్తూ పాస్ పుస్తకాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈక్రాప్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ, కృష్ణారెడ్డి, మారెడ్డి సుబ్బారెడ్డి, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, రెవెన్యూ, వ్యవసాయ, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ 8 వ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో
FCOP No 6/2023

జమ్మలమడక రామచంద్ర రావు ...పిటిషనర్
మరియు
నిల్ ...రెస్పాండెంట్

పై దావా ను పిటిషనర్ పై వారి కోర్టు నందు శ్రీ జమ్మలమడక వెంకట సాయి జయంత్ మైనర్ అయినందున సదరు వెంకట సాయి జయంత్‌కు గార్డెయన్‌గా నియమించమని కోర్టు నందు పై నంబరు దావా దాఖలు చేసి ఉన్నారు పై నంబర్ దావా తేదీ: 10.04.2023కు వాయిదా అయి ఉన్నది. సదరు జమ్మలమడక రామచంద్ర రావు లను జమ్మలమడక వెంకట సాయి జయంత్‌కి గార్డెయన్ గా నియమించుటకు ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు మరియు ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట ఉదయం10.30 నిముషాలకు హాజరై వారి యొక్క ఆక్షేపణలను స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని తెలియజేయవలెను

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

ఇట్లు
పి.వి.ఆర్. రాఘవరావు
బీకాంబిఎల్ ఒకటవ అంతస్తు,
గోల్డెన్ టవర్స్ జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు యందు
FDP No. 662/2022 OS No. 151 / 1975
FDP No. 663/2022 OS No. 151/1975
FDP No. 664/2022 OS No. 151/1975
FDP No. 665/2022 OS No. 151 / 1975
FDP No. 666/ 2022 OS No. 151/1975

Between:-
Balamreddy Subbamma (died) and others ...Petitioners
And
Balamreddy Venkateswarlu (died)And others ...Respondents
To,
R13) Sure Padmavathi,
W/o. Venka Reddy, R/o Karumanchi
Village of Ongole Mandal.

పై ఉదహరించిన పిటిషన్స్ ను పిటిషనర్లు దావా యందలి శ్రీయుత కోర్టు వారు ఇచ్చిన డిక్రీ అమలు నిమిత్తమై మరియు వారసులుగా గుర్తించుటకు పై నెంబరు ఫైనల్ డిక్రీ మరియు పిటిషన్స్ ను దాఖలు చేసిఉన్నారు. పై ఉదహరించిన పిటిషన్స్ తేది: 11.04.2023 నకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిద అయిఉన్నది. పై తేది నాడు ఉ: 10.30 ని.లకు మీరు ప్రత్యక్షముగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేని యడల మీ యొక్క పరోక్షమందు కేసు తీర్మానం చేయబడును.

వాయిద తేది: 11.04.2023 **ఇట్లు**
ఇనకొల్లు వెంకటేశ్వర్లు,
చక్కా బాలచెన్న య్య, న్యాయవాదులు,
ఒంగోలు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 105/2023 ఇన్ ఓ.యస్.నెం. 45/2023

చిలకా ముత్తయ్య ...పిటీషనరు / వాది
ఎదిరి
పెరవలి బుల్లెమ్మ అండ్ 2 అదర్స్
... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

టు,
2వ రెస్పాండెంటు - ప్రతివాది : పొలు భారతమ్మ, భర్త : అంజయ్య, వయస్సు 55 సం॥లు, గృహిణి, ఆర్/ఓ, వరహాపురం, వేమూరు మండలం, బాపట్లజిల్లా.

పై నెంబరు పార్టీషన్ దావాలోని ఐ.ఎ. నెం. 105/2023లో అనగా ఇంజక్షన్ పిటీషన్‌లో 2వ రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు ఈ దావా సమను ఇవ్వడమైనది. సదరు దావాలోని ఐ.ఎ. 105/2023 ప్రకారం ది. 11-4-2023 ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాలోని ఐ.ఎ. 105/2023ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా: 11-4-2023 **ఇట్లు**
తాడిబోయిన శ్రీనివాసరావు
పిటీషనర్/వాది తరఫు అడ్వకేట్, తెనాలి.

స్థలము / ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఒంగోలు నగర పెల్లూరు సర్వేనెంబర్ 133/5 నందలి తూములూరి వెంకట రామ సుబ్బారావు తండ్రి పూర్ణచంద్రరావు పేరునగల లోని 4043/90 లోని 85 నెంబరు స్థలం యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ మా యింటి వద్దనుండి బ్యాంకు పనిమీద వెళుచుండగా కర్నూల్ రోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపములో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల నా ఫోన్ నెంబర్ **9493774342** కి తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
T.V.R. సుబ్బారావు
NGO హోం దగ్గర ఒంగోలు

వేలం ప్రకటన
మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP no:3/2018 In OS no:112/2015

Between:
నల్లమల్లి శ్రీనివాసుల రెడ్డి ...DHr
V/s
శ్రీమతి కత్తుల ధనలక్ష్మి ...JDr
To,
శ్రీమతి కత్తుల ధనలక్ష్మి W/o. కోటేశ్వరరావు,
Dno: 4-10-18, 12వవార్డు, వెంగళ విహార్,
బాపట్ల - 522101.

ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని శ్రీ కోర్టు వారు 25-4-2023వ తేదీన ఉదయం 10:30 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల లోపు బహిరంగ వేలం వేయుదురు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొని పాట పాడుకోగలరు.

షెడ్యూలు

Guntur District - Narasaraopet Registrar District - Bapatla Sab Division - Bapatla Municipality - Old Ward No: 8, New Ward No:13, Locality No:4 ,West Ba patla, Village Taluk- S No:918/6 Bapatla Sub Registrar- an extent of 0.02 cents site with Iron Roof House Bounded by
East : site of pogadta Nageswara Rao.
South: site of kathula China venkaiah.
West: joint foot path way.
North: site of kathula veeramma.

With in the above boundaries an extent of 0.02 cents of site with iron roof house. Door No:4-10-66.all easamentry rights etc.
వేలం వాయిదా తేదీ : 25-4-2023.
Further hearing 02-05-2023.
DHr value: Rs. 2,00,000/-
Amina value: Rs. 8,00,000/-
Market value: Rs. 5,82,200/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
C.V. ప్రవీణ్ కుమార్,
DHr తరఫు అడ్వకేట్, బాపట్ల.
Cell:9398470685

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 8 OF 2021

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer
..Disputant
And:
T. Narendra & others
..Opponents

SUMMONS TO OPPONENTS NO.3

To
3. K. Venkata Siva Rami Reddy,
S/o C. Anji Reddy, Working as Assistant Manager, Saptagiri Gramina Bank,
Kanipakam, Chittoor District,
Residing at D.No: 4-84/1, Surepalli,
Mukteswaram, Prakasam District,
Pin: 523303.
Sir's,

Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB.,
ADVOCATE ; TIRUPATI

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.200

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం కిలో పొగాకు రూ.200 పలికినట్లు వేలం నిర్వహణధికారి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం 781 బేళ్లు అమ్మకానికి రాగా 681 బేళ్లు కొనుగోలు చేశామని తెలిపారు. కిలో గరిష్ఠ ధర రూ.200 కాగా కనిష్ఠ ధర రూ.165 పలికినట్లు తెలిపారు. సరాసరి కిలో పొగాకు రూ.188.19 పైసలు పలికినట్లు తెలిపారు. 8 కంపెనీలు కొనుగోలులో పాల్గొన్నాయని తెలిపారు. మారెళ్ల ప్రాంత రైతులు తమ పొగాకును అమ్మకానికి తీసుకొచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు వందవాసి వెంకట రమేష్ తండ్రి వెంకట సుబ్బారావు ఆర్/ఓ 30-9-25, దుర్గా అగ్రహారం, నంబూరి వారి వీధి, విజయవాడ, తన ఇంటిని డోర్ నెంబర్ 9-431, విశ్వనాథపురం, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, రూ.56,00,000/- (అక్షరాల యాభై ఆరు లక్షల రూపాయలకు) విక్రయించుటకు శ్రీ కనుబుద్ధి రమణారెడ్డి తండ్రి నారాయణ డోర్ నెంబర్:1-19-సి, నందిపాలెం గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ గారితో 30-06-2022న విక్రయ అగ్రిమెంట్ కుదుర్చుకుని, విక్రయ అగ్రిమెంట్ రాసి ఇచ్చి ఉన్నారు. రూ.14,00,000/-లు బయానాగా తీసుకున్నారు. అగ్రిమెంట్ తేదీ నుండి 45 రోజులలో రిజిస్ట్రేషన్ చేయించుకొని యెడల కొనుగోలుదారుడు బయాన వదులుకోవలెనని షరతు ఉన్నది. దరిమిలా మా క్లయింటు వి.వి రమేష్ గారు రిజిస్ట్రేషన్ చేయించుకోమని ఎన్నిసార్లు కోరిన రమణారెడ్డి గారు ముందుకు రాలేదు. పైగా మా క్లయింటు పై లేని పోని ఆరోపణలు చేయుచున్నారు. మా క్లయింటు వి.వి రమేష్ గారు తేది:02-09-2022న రమణారెడ్డి గారికి రిజిస్ట్రేషన్ చేయించుకోమని కోరుతూ వ్యక్తిగత నోటీసులు ఇచ్చినారు. కానీ శ్రీ రమణారెడ్డి గారు సమాధానము చెప్పలేదు. కాలయాపన జరుగుచున్నది అని మా క్లయింటు వి.వి రమేష్ గారు శ్రీ రమణారెడ్డి గారికి లీగల్ నోటీసు 12-03- 2023న ఇచ్చినారు. 12-03-2023 లీగల్ నోటీసు ద్వారా మా క్లయింటు వి.వి రమేష్ గారు రమణారెడ్డి గారితో తేది: 30-06-2022న కూర్చున్న అగ్రిమెంట్ ను రద్దు/ రిజైన్ చేసి అడ్వాన్సు సొమ్మును అగ్రిమెంట్ షరతుల ప్రకారం ఫోర్ ఫిట్ /జప్తు చేసినారు. కనుక శ్రీ కనబుద్ధి రమణారెడ్డి గారికి ఈ అగ్రిమెంట్ ఆస్తిపై ఎట్టి హక్కులు లేవు. మరియు తేది: 25-07-2022 అగ్రిమెంట్ రద్దు అయినది. కావున సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సం// జి.వి. ప్రసాద్,
జి. చంద్రయ్య,
జి. వేణుగోపాల్ రెడ్డి,
అడ్వకేట్స్,
ఆఫీస్:12-11-1649, అంబర్ నగర్, వారాసిగూడ,
సికింద్రాబాద్ - 500061. సెల్:7893512748.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 121 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer
..Disputant
And:
T. Rajendra Kumar & others
..Opponents

SUMMONS TO OPPONENTS NO. 2

To
2. D. Sreenivasulu, S/o Venkata Subbaiah,
Working as Assistant Engineer, AP
State Housing Corporation, Kandukuru,
Prakasam District, residing at D.No. 8-498-4, 2nd. Line, Brundhavanam Nagar,
Ongole, Prakasam District.
Sir's,

Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB.,
ADVOCATE ; TIRUPATI

బహిరంగ ప్రకటన

మా క్లయింటు వందవాసి వెంకట సుబ్రహ్మణ్యం తండ్రి వెంకట సుబ్బారావు ఆర్/ఓ 30-9-25, దుర్గా అగ్రహారం, నంబూరి వారి వీధి, విజయవాడ, తన ఇంటిని డోర్ నెంబర్: 11-163, విశ్వనాథపురం, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, 90 లక్షలు (అక్షరాల తొంబై లక్షల రూపాయలకు) విక్రయించుటకు శ్రీ కనుబుద్ధి రమణారెడ్డి తండ్రి నారాయణ డోర్ నెంబర్:1-19-సి, నందిపాలెం గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ గారితో తేది: 25-07-2022న విక్రయ అగ్రిమెంట్ కుదుర్చుకుని, విక్రయ అగ్రిమెంట్ రాసి ఇచ్చి ఉన్నారు. రూ.15,00,000/- బయానాగా తీసుకున్నారు. అగ్రిమెంట్ తేదీ నుండి 70 రోజులలో రిజిస్ట్రేషన్ చేయించుకొని యెడల కొనుగోలుదారుడు బయాన వదులుకోవలెనని షరతు ఉన్నది. దరిమిలా మా క్లయింటు వి.వి సుబ్రహ్మణ్యం గారు రిజిస్ట్రేషన్ చేయించుకోమని ఎన్నిసార్లు కోరిన రమణారెడ్డి గారు ముందుకు రాలేదు. పైగా మా క్లయింటు పై లేని పోని ఆరోపణలు చేయుచున్నారు. కాలయాపన జరుగుచున్నది అని మా క్లయింటు వి.వి సుబ్రహ్మణ్యం గారు శ్రీ రమణారెడ్డి గారికి లీగల్ నోటీసు తేది: 12-03-2023నఇచ్చినారు. తేది:12-03-2023 లీగల్ నోటీసు ద్వారా మా క్లయింటు వి.వి సుబ్రమణ్యం గారు రమణారెడ్డి గారితో తేది: 25-07-2022న కూర్చున్న అగ్రిమెంట్ ను రద్దు/ రిజైన్ చేసి అడ్వాన్సు సొమ్మును అగ్రిమెంట్ షరతుల ప్రకారం ఫోర్ ఫిట్ /జప్తు చేసినారు. కనుక శ్రీ కనబుద్ధి రమణారెడ్డి గారికి ఈ అగ్రిమెంట్ ఆస్తిపై ఎట్టి హక్కులు లేదు. మరియు తేది: 25-07-2022 అగ్రిమెంట్ రద్దు అయినది. కావున సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సం // జి.వి. ప్రసాద్,
జి. చంద్రయ్య,
జి. వేణుగోపాల్ రెడ్డి,
అడ్వకేట్స్,
ఆఫీస్:12-11-1649, అంబర్ నగర్, వారాసిగూడ,
సికింద్రాబాద్.500061. సెల్:7893512748.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 122 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer
..Disputant
And:
T. Rajendra Kumar & others
..Opponents

SUMMONS TO OPPONENTS NO. 2 and 4

To
2. Ch. Srinivasa Rao,
S/o C. Venkateswarlu,
Working as T.W. I/MIC, A.P. State Housing Corporation, Kandukuru,
Prakasam District, Residing at
D.No. 22-2- 319(3), Sai Nagar, 7th. Line,
Kandukuru, Prakasam District.
4. D. Sreenivasulu, S/o Venkata Subbaiah,
Working as Assistant Engineer, AP
State Housing Corporation, Kandukuru,
Prakasam District, residing at D.No. 8-498-4, 2nd. Line, Brundhavanam Nagar,
Ongole, Prakasam District.
Sir's,

Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB.,
ADVOCATE ; TIRUPATI

సజావుగా పదో తరగతి పరీక్షలు

బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్లలో 10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరుగుతున్న 10వ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఒత్తిడికి లేకుండా పరీక్షలు రాయాలని చెప్పారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు, బాపట్ల డిఎస్‌పి శ్రీనివాసరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, తహశీల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

చీరాల: పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకూల్ జిందాల్ పదో తరగతి పరీక్షలు రాస్తున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. సోమవారం ప్రారంభమయిన పది పరీక్ష కేంద్రాలలో చీరాల మండల పరిధిలో మొత్తం 10 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని కస్తూర్బాగాంధీ, బాలికోన్నత పాఠశాల, ఎన్ఆర్ పీఎం-ఏ, ఏఆర్ఎం, శ్రీచైతన్య, ఎన్ఆర్పీఎం-, భాష్యం, శ్రీగౌతమి, ఈపురుపాలెం జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల, జాండ్రపేట బీవీ, బీఎన్ ఉన్నత పాఠశాలలో మొదటి రోజు తెలుగు పరీక్ష జరిగాయి. పట్టణంలోని ఎన్ఆర్పీఎం, భాష్యం, శ్రీ చైతన్య పాఠశాలలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో క్షుణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎవరైనా మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్లను మూసివేయించినట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయని, జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ చెప్పారు. ఎస్పీ వెంట డీఎస్పీ పి శ్రీకాంత్, ఒకటో పట్టణ సీఐ మల్లిఖార్జునరావు, ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా ఆర్డీవో సరోజిని, పట్టణంలోని పలు పాఠశాలలను పరిశీలించారు. మొదటిరోజు కావటంతో 8.30 కల్లా విద్యార్థులను తమ తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాలకు తీసుకొచ్చారు. వారికి సలహాలు, సూచనలు ఇచ్చి ఒత్తిడికి గురికాకుండా చక్కగా పరిక్ష రాయాలని సూచించారు.

నిజాంపట్నం: మండలంలో ఐదు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్‌లో 251కి 251మంది, నిజాంపట్నం బీసీ గురుకుల పాఠశాలలో 96కు 95 మంది పరీక్షలు రాయగా ఒకరు గైర్హాజరయ్యారు. కూచినపూడి ఎస్పీఆర్ఆర్



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

హైస్కూల్‌లో 51కి 51 మంది, అడవులదీవి జడ్పీహెచ్ఎస్‌లో 172కి 170 మంది పరీక్షలు రాయగా ఇద్దరు గైర్హాజరయ్యారు. ముత్తుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 117కు 111 మంది పరీక్షలు రాయగా 6 గురు గైర్హాజరయ్యారు. మొత్తం 687కి 678 మంది పరీక్షలు రాయగా 9 మంది గైర్హాజరయ్యారని ఎంఈఓ కె హరిబాబు తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిజాంపట్నం ఎస్ఐ ఎస్ రమేష్ పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. అలాగే పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సేవలను ఏర్పాటు చేశారు. మండలంలో పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలను ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి సందర్శించి పర్యవేక్షించారు.

బల్లికురవ రూరల్: మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో 514 మంది విద్యార్థులకు గాను 504 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ వీరరాఘవయ్య తెలిపారు. బల్లికురవలో ఐదుగురు, కేజీబీవీలో ఒకరు, వైదెనలో నలుగురు పరీక్షలకు గైర్హాజరయినట్లు తెలిపారు. బల్లికురవ జిల్లా పరిషత్ హైస్కూల్ లోని పరీక్ష కేంద్రాన్ని ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, సిఐ ఫిరోజ్, ఎస్ఐ వేమన పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అత్యంత కట్టుదిట్టంగా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

పంగులూరు: పదో తరగతి పరీక్షల తొలిరోజైన సోమవారం పంగులూరు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. పరీక్ష సమయానికి అర్థగంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి హాజరయ్యారు. పంగులూరు పరీక్షా కేంద్రంలో పంగులూరు, అలవలపాడు, చందలూరు, హైస్కూల్స్ చెందిన 214 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 214 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముప్పవరం పరీక్ష కేంద్రంలో ముప్పవరం, కొండమంజులూరు హై స్కూల్స్ విద్యార్థులు 154 మంది హాజరు కావలసి ఉండగా, ఒకరు గైర్హాజరయ్యారు. 153 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీరు, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఇంకొల్లు రూరల్: పది పరీక్షలు ఇంకొల్లు మండంలో 6 కేంద్రాల్లో జరిగాయి. మొత్తం 902 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 892 మంది పరీక్షకు హాజరయ్యారు. 10 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇంకొల్లు సిఐ వి సూర్యనారాయణ నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు. గొల్లపాలెం రోడ్డులో పరీక్ష రాసి బయటకు వచ్చే సమయంలో ఒక్కసారిగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

పర్చూరు: పర్చూరు మండలంలోని 4 పరీక్షా కేంద్రాలలో జరిగిన పదో తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 643 మంది విద్యార్థులకు 639 మంది హాజరయ్యారు. నాలుగు పరీక్షా కేంద్రాలలో ఒక్కొక్కరు చొప్పున నలుగురు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను తహశీల్దారు కె నెహ్రూబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి లక్ష్మీదేవి, మండల విద్యాశాఖాధికారి డి నాగేశ్వరరావు సందర్శించారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

సంతనూతలపాడు రూరల్: సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రమైన సంతనూతలపాడులో మూడు పరీక్ష కేంద్రాలను, పేర్నమిట్ట పరిధిలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆరు కేంద్రాలకు సంబంధించి మొత్తం 1,160 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ఎనిమిది మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 1,152 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఎంఈఓ సనత్‌కుమార్ తెలిపారు.

మద్దిపాడు: మండలంలోని మూడు కేంద్రాలలో సోమవారం ప్రారంభం అయిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఇఓ ఆంజనేయులు తెలిపారు. మండలంలోని మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజి, తెల్లబాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో టెన్త్ పరీక్షలు జరిగాయి. మద్దిపాడు ఉన్నత పాఠశాల్లో 210 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 206 మంది హాజరు అయినట్లు అధికారి మండవ ప్రభాకర్ తెలిపారు. జునియర్ కాలేజీలో 128 మందికి గాను 126 మంది పరీక్షకు హాజరు అయినట్లు సంపూర్ణమ్మ తెలిపారు. తెల్లబాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో 151 మందికి గాను 146 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయినట్లు అధికారి ముచ్చు రామారావు తెలిపారు. మూడు కేంద్రాలలో 489మందికి గాను 478 మంది హాజరయినట్లు తెలిపారు.

నాగులుప్పలపాడు: సోమవారం జరిగిన పదో తరగతి మొదటి పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండలంలోని ఉప్పుగుండూరు రెండు సెంటర్లు, అమ్మనబ్రోలు రెండు సెంటర్లు, నిడమానూరు హైస్కూల్ ఒకసెంటరు మొత్తం ఐదు సెంటర్లలో పరీక్షలు జరిగాయి. మొత్తం 728 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా నలుగురు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి మహబూబ్ సుభాని తెలిపారు. అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఒకరు, గురుకుల పాఠశాలలో ఇద్దరు, నిడమానూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఒకరు, మొత్తం నలుగురు పరీక్షకు గైర్హాజరైనట్లు తెలిపారు.



తెలుగుదేశం నాయకుడు నరసారెడ్డికి పితృవియోగం

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని రేణింగవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎల్లాల నరసారెడ్డి తండ్రి, ఎల్లాల పెద్దిరెడ్డి(60) అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ఆయన అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం, స్వగ్రామమైన రేణింగవరం గ్రామంలో జరిగాయి. గత కొంతకాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్న పెద్దిరెడ్డి, వారం రోజుల నుంచి మంచానికే పరిమితమయ్యారు. తీవ్ర అనారోగ్యం కారణంగా ఆదివారం సాయంత్రం మరణించారు. పెద్దిరెడ్డికి భార్య లక్ష్మీకాంతమ్మ (బుల్లాయి), ఇద్దరు కుమార్తెలు, కుమారుడు నరసారెడ్డి ఉన్నారు. నరసారెడ్డి తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకుడిగా ఈ ప్రాంతంలో సుపరిచితుడు. పెద్దిరెడ్డి మృతదేహాన్ని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం ఉదయం సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, మాజీ జడ్‌పిటిసి కరి వెంకటసుబ్బారావు, కుమ్మిత శ్రీనివాసరెడ్డి, ధూళిపాల రాజేష్, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు (చిన్న), తెలుగుదేశం నాయకులు నరసారెడ్డి, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, మట్టకొయ్య ఏసోబు, నాగిరెడ్డి, బీసీ నాయకులు అద్దంకి చంద్రరావు, కేతిన గోపయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

నేడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం ఆవరణలో, సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో ఎం సాంబశివ రావు తెలిపారు. మండలంలోని 20 గ్రామపంచాయతీ లలో, తేదీ 1-4-2021 నుంచి 31-3-2022 వరకు జరిగిన పనులపై, 2023 మార్చి నెల 22వ తేదీ నుంచి 3-4-2023 వరకు సామాజిక తనిఖీ బృందం వారు గ్రామ పంచాయతీల్లో తనిఖీ నిర్వహించారన్నారు. ఈ సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రజావేదికలో ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘం సభ్యులు, ఉపాధి కూలీలు, ప్రజలు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

సాదాసీదా సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఎవరికీ స్పష్టత ఇవ్వలేదు. ఈ అంశం చర్చకు రాలేదు. ఎవరిని కదిలించినా సాదాసీదాగా సాగిందని చెబుతున్నారు. పనితీరు ఆధారంగా మార్చిలో టిక్కెట్లపై స్పష్టత ఇస్తారని భావించారు. అయితే ఈ అంశంపై ఎలాంటి చర్చసాగలేదు. సిట్టింగులకు గ్యారంటీగా సీట్లు ఇస్తామనే సంకేతాలు కూడా ఇవ్వలేదు. దీంతో కొందరిలో అయోమయం నెలకొంది. ఇపుడే స్పష్టత ఇస్తే భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయనేదానిపైనా చర్చ సాగుతోంది. ఎవరిని కొనసాగించాలి? ఎవరిని తప్పించాలి? అనే దానిపై ఇంకా ఓ నిర్ణయానికి రానందునే టిక్కెట్ల వ్యవహారం చర్చకు రాలేదని విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతానికి పాత ఎజండాపైనే చర్చనడిచింది. సమీక్షకు జిల్లా నుంచి మంత్రి ఆదిమూలపు సురేష్, వైసిపి కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస రెడ్డి, వైసిపి అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు హాజరయ్యారు.

కలెక్టర్ దినేష్‌కుమార్‌కు తొలి ఏడాది పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ముందుంచినా సావధానంగా విని పరిష్కారానికి ప్రయత్నాలు చేశారనే చర్చ ఉంది. పాలనా వ్యవహారాల్లో కొత్తగా బాధ్యతలు చేపట్టినప్పటికీ తనదైనశైలిలోనే ముందుకు సాగారు. పక్క జిల్లాలోనే ఆయన సతీమణి జయలక్ష్మి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇద్దరూ కలిసి పిల్లలతో సహా మాగాణిలోకి దిగి నాట్లు వేయడం రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. నేరుగా పొలంలోకి దిగి పనిచేసిన కలెక్టర్లుగా ఖ్యాతిని గడించారనే చెప్పొచ్చు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏమిటో గుర్తించి వాటిని నడిపించడంలో శక్తివంచన లేకుండానే పనిచేశారని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఏడాదిలో రాజకీయం గానూ..ఆర్థికంగానూ సవాళ్లు ప్రభుత్వం ముందున్నాయి. ఎక్కడా తటబాటు లేకుండానే ముందుకు సాగారని చెబుతున్నారు.మాండూస్ తుఫాను సమయంలో రైతులకు అండగా నిలిచారు.పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్టాలను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ప్రత్యేక కార్యక్రమాలు పెట్టి ఇక్కడా ప్రారంభించారు. లబ్దిదారులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు బాగస్వాములయ్యేలా చూశారు. ఆగస్టు 15 వేడుకల్లో మాత్రం ప్రజాప్రతినిధులతో సమన్వయం చేయడంలో దిగువస్థాయి అధికారుల వైఫల్యం వల్ల ఆయన కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇక వెలుగొండ ప్రాజెక్టును పలుసార్లు సందర్శించారు. నిర్వాసితులతో భేటీ అయ్యారు. ప్యాకేజీలు వంటి సమస్యలపైనా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. నిధులు రావడంలో ఇబ్బందులు ఆ పనులపై ప్రభావం చూపాయి. జిల్లా బౌగోళిక ఆర్థిక నైసర్గికస్వరూపాన్ని తెలుసుకునేందుకు దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లో పర్యటించారు. ఉపాధి పనులను తనిఖీలు చేశారు.సచివాలయ వ్యవస్థపైనా దృష్టిసారించారు. ఆయన పర్యటనల్లో సచివాలయాలు కూడా ఉన్నాయి.అంగన్‌వాడీ కేంద్రాలు,పాఠశాలలను పలుసార్లు సందర్శించారు. విద్యార్థినులతోనూ భేటీలు నిర్వహిం చారు. పాఠశాలలపై ప్రజెంటేషన్ ఇచ్చేందుకు ఢిల్లీ వెళ్లారు. అన్నిటికీ మించి అర్జీదారులు ఎప్పుడు వచ్చినా కలిసేందుకు అవకాశం కల్పించారు. సిఎం జగన్ జిల్లాకు వచ్చినపుడూ ఎక్కడా లోపాలు లేకుండా నిర్వహించారు. జిల్లా అధికారులతోనూ సమన్వయ సమస్యలూ ఏడాదిలో ఎప్పుడూ కనిపించలేదు. సున్నితమైన స్వభావం కలిగిన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అధికారులపై ఆగ్రహాలు..మండిపాట్లు వంటివి వినిపించలేదు. రాజకీయంగా వత్తిళ్లతో వచ్చే వివాదాస్పద ఫైళ్లలో ఏనాడూ వేలు పెట్టలేదనే చర్చ కూడా ఉంది. ప్రశాంతంగానే కలెక్టర్ దినేష్‌కుమార్ ఏడాది పాలన పూర్తి చేసుకున్నారు.

సేవల్లో బాపట్ల జిల్లాకు ఐదోస్థానం

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాగా ఏర్పడిన ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజలకు సేవలందించడంలో బాపట్ల జిల్లా 5వ స్థానంలో నిలిచేలా అధికారులు చేసిన కృషిని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ అభినందించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టరును వేడుకున్నారు. 90 అర్జీలు నమోదయ్యాయి. వినతులపై స్పందించిన కలెక్టరు తక్షణమే పరిష్కారమార్గం చూపారు. కొన్నింటిని ఆయా శాఖల అధికారులకు పురమాయించగా మరికొన్నింటిని విచారణ, పరిశీలనకు ఆదేశించారు. తనపరిధిలో లేని వాటిని ప్రభుత్వానికి సిఫారసు చేశారు. స్పందన అర్జీలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ప్రజలకు సేవలందించడంలో బాపట్ల జిల్లా మిగిలిన అన్ని జిల్లాలతో పోటీపడుతోందని కలెక్టరు చెప్పారు. మౌలిక సదుపాయాలు లేకపోయినా అధికారులు చిత్తశుద్ధితో పనిచేశారని ప్రశంసించారు. లోపాలను అధిగమిస్తూ దిగువ స్థానంలో ఉన్న బాపట్ల జిల్లా ముందుకు సాగేలా


స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో పూర్తిస్థాయిలో వనరులు లేకపోయినప్పటికీ అభివృద్ధి వైపు అడుగులు వేసేలా మీరందించిన సహకారం, ప్రోత్సాహం అభినందనీయమన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతోనే సత్ఫలితాలు వస్తున్నాయని అన్నారు. బాపట్ల జిల్లాలో పరిపాలన సజావుగా సాగడానికి అధికారులంతా బాధ్యతతో వ్యవహరిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా స్పందనలో వస్తున్న అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం సంతోషదాయకమన్నారు. సకాలంలో పరిష్కరించి ప్రజలలో సంతృప్తి స్థాయి పెంచారన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్లో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని వివరించారు. అధికారులంతా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.

బాపట్ల జిల్లాను తమ సొంత జిల్లాగా భావిస్తూ అధికారులు నిరంతరం చేస్తున్న కృషిని జిల్లా సంయుక్త కలెక్టరు డాక్టర్ కె శ్రీనివాసులు అభినందించారు. ఏడాది కాలంలో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ సులభతరంగా పనిచేసేలా అవకాశాలు ఉండడం సంతోషదాయకమన్నారు. జిల్లా కలెక్టరు మార్గదర్శకాలు, సూచనలతో బాపట్ల జిల్లా మరింత వేగంగా పురోభివృద్ధి వైపు పయనిస్తోందని అన్నారు. అధికారుల సమన్వయ సహకారంతోనే రాష్ట్రంలో 5వ స్థానానికి బాపట్ల జిల్లా చేరిందని వివరించారు. అనంతరం జిల్లా అధికారులు తమ అనుభవాలను పంచుకున్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె లక్ష్మీశివజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


విద్యుత్ కాంతులతో తహసీల్దార్ కార్యాలయం

కాంతులతో కార్యాలయం

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

బాపట్ల జిల్లా ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాల మేరకు సంబరాలు నిర్వహిస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయానికి విద్యుత్ కాంతులతో నూతన హంగులు తీసుకువచ్చారు. జిల్లా ఆవిర్భావ సంబరాలలో భాగంగా విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ చిన్నం సుధారాణి తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్

చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై

సబ్ కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం సమయంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసి కళ్యాణాన్ని భక్తులు వీక్షించేలా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన రథోత్సవం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రోటోకాల్ పాటిస్తూ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టణంలో నాలుగు రోజులపాటు ప్రజల రద్దీ అధికంగా వచ్చే అవకాశం ఉండటం వలన ట్రాఫిక్ ఆంక్షలు పాటించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి, సీఐ భీమానాయక్, పట్టణ ఎస్ఐ శశి కుమార్, దేవస్థాన కమిటీ సభ్యులు, అగ్నిమాపక సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న సొసైటీ సభ్యులు

నిరుపేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల పట్టణంలోని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాల వారికి జెసిఎన్ఎంఎం సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆహారం పంపిణీ చేశారు. సోమవారం సొసైటీ అధ్యక్షుడు కన్నెగంటి జాన్ వెస్లీ ఆహార ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. మూలపాలెం రోడ్‌లో కూడా ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. కె సుజాత, పౌలు రాజు, యేసు బాబు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై పోలీసుల కొరడా

138 మందిపై కేసులు నమోదు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఆదివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై జిల్లా పోలీసు అధికారులు కొరడా ఝుళిపించారు. 138 మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారు వారి గమ్యస్థానానికి వెళ్లడానికి మద్యం మత్తులో వాహనాలను నడపడం వలన అనేకమంది రోడ్డు ప్రమాదాలకు గురికావడం మనం రోజూ గమనిస్తూ ఉన్నామన్నారు. వారు మద్యం మత్తులో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో 27మంది, బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 58 మంది, చీరాల సబ్ డివిజన్ పరిధిలో 53 మంది జిల్లా వ్యాప్తంగా మొత్తం 138 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వారిని త్వరలో కోర్టులో హాజరు పరుస్తామని



బహిరంగంగా మద్యం సేవించేవారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

వెల్లడించారు. జిల్లాలో ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. బహిరంగంగా మద్యం సేవించే వారి సమాచారం తెలిసిన యడల వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228కు కాల్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.


అన్నదానం చేస్తున్న దృశ్యం

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-పర్చూరు: మండలంలోని నూతలపాడులోని ఆశ్రయ వృద్ధాశ్రమంలో పర్చూరు గ్రామానికి చెందిన తులసి భరత్, సాయిసీత పాప చిరంజీవి లక్ష్యాప్రహుత్వి ప్రథమ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భరత్, సాయిసీత దంపతులతో పాటు భరత్ తలిదండ్రులు తులసి వెంకట భువనేశ్వరరావు, రమాదేవి మరియు వారి మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాప లక్ష్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్దలకు ఆశ్రమ వృద్ధులు, నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

ట్రస్టు పేరుతో విద్యార్థులకు కుచ్చుటోపీ

ఉద్యోగాలిప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి డబ్బు వసూలు ● మార్టూరు పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

అనాథలు, నిరుపేద విద్యార్థులే లక్ష్యంగా వారి భవిషత్తుతో చెలగాటమాడుతున్న మోసగాడిపై మార్టూరు పోలీస్ స్టేషన్‌లో బాధితులు సోమవారం ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్చూరు మండలం నూతలపాడు గ్రామానికి చెందిన మురళీకృష్ణ మార్టూరులోని ఆర్టీసీ బస్సుస్టాండ్ సమీపంలోని ఓ ప్రైవేట్ బిల్డింగును అద్దెకి తీసుకొని గత సంవత్సరం శ్రీ తులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరుతో ప్రారంభించారు. కరోనాతో మరణించిన వారి పిల్లలకు, నిరుపేద విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా ఇంజనీరింగ్, ఇతర ఉన్నత విద్యలను ఉచితంగా చదివిస్తానంటూ ఇంటర్ పాస్ అయిన విద్యార్థుల నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుంటాడు. అనంతరం వీటిని అడ్డంపెట్టుకొని కొన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉచిత విద్య అంటూ వారిని చేర్పించి అక్కడ కళాశాల యజమానులు ఇచ్చే కమిషన్ తీసుకుని ఉడాయిస్తాడు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన మృదుల అనే విద్యార్థినిని గుంటూరులోని సెయింట్ మేరీస్ కళాశాలలో ఉచిత విద్య అంటూ


ట్రస్ట్ వ్యవస్థాపకుడు మురళీకృష్ణ


చేర్పించగా అక్కడ కళాశాల యాజమాన్యం హాస్టల్ ఫీజుతో పాటు అన్ని ఫీజులూ తన వద్ద నుంచి వసూలు చేశారని కన్నీటి పర్యంతమయ్యింది. అదే చీమకుర్తి మండలం కెవి అగ్రహారం గ్రామానికి చెందిన అరితోటి త్రివేణి నుంచి మురళీకృష్ణ గత 8నెలల క్రితం పదో తరగతి, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని ఇంతవరకు తిరిగి ఇవ్వలేదని, ఫోన్ చేస్తే సమాధానం చెప్పడం లేదని త్రివేణి సోదరుడు వాపోయాడు. అలాగే ఇంజనీరింగ్ పూర్తి చేసిన మార్టూరుకు చెందిన కె ప్రశాంత్ నుంచి మురళీకృష్ణ గత సెప్టెంబర్ 8వ తేదీన రూ.30 వేలు, తిరిగి 10వ తేదీన రూ.30 వేలు గూగుల్‌పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకొని సమాధానం చెప్పడం లేదని ప్రశాంత్ మీడియా ముందు వాపోయాడు. అలాగే సత్తెనపల్లి పట్టణానికి చెందిన సిహెచ్ ధనుష్ రవికుమార్‌కు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి గత సంవత్సరం ఆగస్టు నెలలో మురళీకృష్ణ రూ.25 వేలు తీసుకున్నాడని, తీసుకున్న డబ్బు తిరిగి ఇమ్మని అడిగినందుకు తన సభ్యులను బెదిరిస్తున్నట్లు రవికుమార్ తెలిపాడు. ఈ మేరకు బాధితులలో కొంతమంది సోమవారం మార్టూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కోడూరు కమలాకర్‌ను కలిసి మురళీకృష్ణపై ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేయవలసిందిగా ఏఎస్ఐ సైదాను ఆదేశించారు. ట్రస్టును అడ్డంపెట్టుకొని మురళీకృష్ణ చేసిన అరాచకాల గురించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తే బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఎందరో బాధితుల వివరాలు తెలిసే అవకాశం ఉందని, అధికారులు తమకు న్యాయం చేయాలని మురళీకృష్ణ బాధితుడు ప్రశాంత్ కోరుతున్నాడు.

మోడీ మాటలు నీటి మూటలు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు
- చలో ఢిల్లీకి బయలుదేరిన జిల్లా నేతలు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటకు తెస్తానని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని మోడీ చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. కార్మిక కర్షక, కష్టజీవులపై భారాలు మోపుతున్న మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు ఈనెల 5న చలో ఢిల్లీకి ఒంగోలు రైల్వే స్టేషన్‌లో బయలుదేరుతున్న సందర్భంగా ఆంజనేయులు మాట్లాడారు. కేంద్రలోని మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని ఏడాది పాటు ఢిల్లీ నడిబొడ్డున రైతన్నలు చేసిన ఉద్యమం సందర్భంగా ఆ చట్టాలు ఉపసంహరించుకుంటూ రైతాంగానికి మోడీ క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. ఆ సందర్భంలో రైతాంగానికి కనీస మద్దతు ధరల చట్టాన్ని చేస్తానని, ఆ ఉద్యమంలో మరణించిన 776 మంది రైతన్నల కుటుంబాలకు పరిహారం ఇస్తామని, ఉద్యమకారులపై పెట్టిన కేసులన్ని రద్దు చేస్తామని, విద్యుత్ సంస్కరణలను నిలుపుదల చేస్తామని ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న చర్యలను నిరసిస్తూ చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేసేందుకు నిధులు తగ్గిస్తూ వచ్చారన్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం బడ్జెట్లో 33 శాతం కోత కోశారన్నారు. కార్మిక వర్గం దశాబ్దాలుగా చేసిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 చట్టాలను కుదించి సమ్మె చేసే హక్కు, 8 గంటల పని దినం హక్కు,కార్మిక కుటుంబ సంక్షేమ హక్కు వంటివి నిర్వీర్యం చేశారని తెలిపారు. కార్మికుల జీవితాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా మోడీ 4 చట్టాలు చేశారని వివరించారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా కార్మిక కర్షక కష్టజీవులంతా ఏప్రిల్ 5న చలో ఢిల్లీలో పాల్గొంటున్నారని తెలిపారు. ఢిల్లీ రాంలీలా మైదానంలో పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో దేశంలోని అనేకమంది ఆర్థికవేత్తలు, అనేక సంఘాల నాయకులు పాల్గొని ఉపన్యాసిస్తారని తెలిపారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా నుండి బయలుదేరుతున్న బందానికి తాను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు కెజి.మస్తాన్ ఊసా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బడుగు వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, కె.మాల్యాద్రి, వై.వీరనారాయణ, జి. వందనం, ఇ.సుబ్బారావు, యం.కొండయ్య నాయకత్వం వహిస్తున్నట్లు ఆంజనేయులు తెలిపారు.



చలో ఢిల్లీకి బయలు దేరిన జిల్లా నేతలు

రైతులకు పరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్

ఒంగోలు కలెక్టరేట్ : అకాల వర్షాలు వల్ల పంట దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా జిల్లాల్లో కురుస్తున్న ఆకాల వర్షాలకు వివిధ పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి ఆందోళనలో ఉన్నారన్నారు. అకాల వర్షాలతో జిల్లాలో దర్శి, ముండ్లమూరు, పొదిలి, కనిగిరి, మార్కాపురం వంటి పశ్చిమ ప్రాంత జిల్లాలో మిర్చి పంట తడిసి దెబ్బతిన్నారన్నారు. కొన్ని మండలాల్లో పొగాకు, ధాన్యం కూడా తడిసి దెబ్బతిందన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు..

రూ.50 వేల ఆర్థికసాయం అందజేత

చీమకుర్తి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సూర్య రిపోర్టర్ రమణారావుకు సంతనూతలపాడు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.50వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. ఎపిడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు చేతుల మీదుగా ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి,ఉపాధ్యక్షుడు బొడ్డపాటి వాసు, ప్రధాన కార్యదర్శి బెజవాడ హరి, కార్యదర్శి దొంతు సుధాకర్, కోశాధికారి పల్లపాటి చంద్ర, సభ్యులు డి.అనిల్, ఉన్నత మురళి, చల్లా మహేంద్ర, వల్లూరి రామకృష్ణ పాల్గొన్నారు.



తహశీల్దారును సత్కరిస్తున్న ఎంపిపి వాకా వెంకటరెడ్డి

తహశీల్దారు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపూడి

మర్రిపూడి తహశీల్దారుగా జగదీశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇక్కడ డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై తహశీల్దారుగా విధులు చేపట్టారు. ఇప్పటి వరకూ మర్రిపూడి ఇన్‌ఛార్జి తహశీల్దారు కొండపి తహశీల్దారు సింగారావు విధులు నిర్వహించారు. తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన జగదీశ్వరరావును ఎంపిపి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, ఎంపిడిఒ షేక్ ఖాశింపీరా, సర్పంచి కదిరి భాస్కరరావు, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, సిబ్బంది శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

అట్టహాసంగా వైసిపి ప్రభ తరలింపు

ప్రజాశక్తి-చీమకుర్తి

రామతీర్థం తిరునాళ్ల ఈనెల 5న వైభవంగా నిర్వహించనున్నారు. తిరునాళ్ల సందర్భంగా వైసిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభను స్థానిక బూచేపల్లి కల్యాణ మండపం సెంటర్ నుంచి రామతీర్థానికి భారీ ప్రదర్శనతో సోమవారం తరలించారు. తొలుత ప్రభ తరలింపును జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ప్రారంభించారు. చీమకుర్తి ప్రధాన వీధిలో ఈ ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు గుర్రాలు ఎక్కి కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ఎద్దుల బండిపై ఎక్కి బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి ప్రదర్శనలో పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు. కార్యకర్తలు కేరింతలు, బాణా సంచా, డిజె బాక్సుల మోతలు, కేరళ నృత్యాల నడుమ ప్రభను తరలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కె.శేఖరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, వైస్ చైర్మన్ బి. వెంకటరెడ్డి, వైసిపి మండల నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, మొగిలిశెట్టి వెంకటశ్వర్లు, చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



ప్రభ తరలింపులో పాల్గొన్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

యూనిఫాంతో పరీక్షా కేంద్రాల్లోకి..

శింగరాయకొండ : పదో తరగతి పరీక్షలకు కొందరు విద్యార్థులు యూనిఫాంతో హాజరు కావడంతో చర్చ జరిగింది. శింగరాయకొండలోని ఓ కార్పొరేట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు యూనిఫాంతో పరీక్షలకు హాజరయ్యారు. అయినప్పటికీ అధికారులు ఎవరూ ఈ విషయం గురించి పట్టించుకోలేదు. పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసేందుకు వచ్చిన రాష్ట్ర అబ్జర్వర్ అవాక్కయ్యాడు. ఈ విషయంపై పరీక్షా కేంద్రంలోని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

మెడికల్ కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- ఒంగోలుకలెక్టరేట్

ఈనెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సం సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్ మరియు సోషల్ మెడిషన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో భారత దేశమంతటా 340 మెడికల్ కళాశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సల్మాను రాజు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 3, 6వ తేదీల్లో ప్రిలిమనరి-ఎలిమినేషన్ రౌండ్, 10న ఫైనల్ రౌండ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్యకళాశాలలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సల్మానురాజు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ఆఫ్ కమ్యూనిటీ మెడిసన్ క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బుర్రి తిరుమలరావు క్విజ్ పోటీలకు రాష్ట్ర కోర్డినేటర్‌గా ఎంపికైనట్లు తెలిపారు. క్విజ్ పోటీల్లో మొత్తం 21 టీములు పాల్గొనున్నట్లు డాక్టర్ తిరుమల రావు తెలిపారు. పోటీల్లో ప్రతిభ చూపి నాలుగు టీములు ఈనెల 10న నిర్వహిస్తున్న ఫైనల్ పోటీల్లో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ రాధిక, రవిశంకర్, రాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సల్మానురాజు

హెపటైటిస్ నిర్మూలనపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైరల్ హెపటైటిస్/కాలేయ సంబంధ తీవ్ర ఆరోగ్య సమస్య నియంత్రణ, నిర్మూలనకు నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయక మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ సమాధానమిస్తూ 2030 నాటికి వైరల్ హెపటైటిస్ (కాలేయ సంబంధ తీవ్ర ఆరోగ్య సమస్య) పై పోరాటం చేసి వ్యాధి నివారణ, నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం 2018లో నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాంను ప్రారంభించిందన్నారు. ఈ అనారోగ్య సమస్య వైరల్ సంక్రమణ ముఖ్యంగా ద్రవ పదార్థాలతో సంభవిస్తుందని తెలిపారు. దీంతో కాలేయం వాచి కండరాల నొప్పి, జ్వరం, వాంతులు, ఆకలిలేమి, బలహీనత వంటి బాధలు కలుగుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమ నివారణ, ప్రచారం, అవగాహన కల్పన, రోగ నిర్ధారణను ప్రోత్సహించడం ఉచిత చికిత్స అందించడం వంటి కీలక వ్యూహాలపై దృష్టి సారించామన్నారు. హెపటైటిస్ బి టీకా మందులు కూడా ఆరోగ్య సంరక్షణ కార్మికులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి గుంటూరులోని ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో, విశాఖపట్నం లోని కింగ్ జార్జి జనరల్ వైద్యశాల, తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర రామ్ నారాయణ్ ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో మోడల్ చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2019-20 లో రూ.72 లక్షలు, 2020-21 లో రూ.200 లక్షలు, 2021-22 లో రూ.293 లక్షలు కేంద్ర నిధులు ఇచ్చినట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

నేడు మందిరాల సంబరాలు

చీమకుర్తి : ఈనెల 5న రామతీర్థం తిరునాళ్ల సందర్భంగా చీమకుర్తిలో మంగళవారం మందిరాల సంబరాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆరు మందిరాలు ఏర్పాటు చేయనున్నారు. మందిరాల సంబరాలు విజయవంతం అయ్యేందుకు ఆయా పార్టీల నాయకులు తలమునకలై ఉన్నారు. వైసిపి తరుపున నాల్గు మంది రాలు, టిడిపి తరుపున ఒక మందిరం, ఆర్యవైశ్యసంఘం తరుపున ఒక మందిరం ఏర్పాటు చేస్తున్నారు. మందిరాలపై పాట కచ్చేరిలు నిర్వహించనున్నారు. సందడి చేసేందుకు బుల్లితెర, సినీ నటీనటులు విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

10 విద్యుత్ ప్రభలు ఏర్పాటు

రామతీర్థం తిరునాళ్ల సందర్భంగా మొత్తం 10 విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. వైసిపి తరుపున ఆరు, టిడిపి తరుపున మూడు, జనసేన తరుపున ఒక విద్యుత్ ప్రభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పాటికే ఆయా పార్టీల నాయకులు తమ ప్రభలను రామతీర్థం నిధిలోకి తీసుకెళ్లారు. ప్రభల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఎస్‌పి స్పందనకు 101 ఫిర్యాదులు

ఒంగోలు క్రైం : స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నట్లు ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. ఎస్‌పి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ స్పందనకు 101 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైని ఐపిఎస్ అంకిత సురాన, ఎఎస్‌పి కె.నాగేశ్వరరావు (అడ్మిన్), డిఎస్‌పి బి.మరియదాసు, ట్రాఫిక్ డిఎస్‌పి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో పరిశీలన

పదవతరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఎస్‌పి మల్లికగర్గ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేడు మంత్రి సురేష్ దోర్నాల రాక

పెద్ద దోర్నాల : రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం పెద్దదోర్నాలకు రానున్నారు. వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సంబరాల్లో భాగంగా పాల్గొంటారని ఎపిఎం దర్శనం పోలయ్య తెలిపారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కులు మంత్రి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పదోతరగతి పరీక్షల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒంగోలు పివిఆర్ బాలికల ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రానిన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్షా కేంద్రంలోకి అనుమతిం చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ పి.రమేష్, తహశీల్దార్ మురళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

- 226 మంది విద్యార్థుల గైర్హాజరు

పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 38 మండలాల నుంచి 28,954 మంది విద్యార్థులకు గాను 28728 మంది హాజరు కాగా, 226 మంది గైర్హాజరయ్యారు. జిల్లా పరీక్షల పరిశీలకులు ఎం.ప్రసన్న కుమార్ తెలిపారు. టంగుటూరు శ్రీ చైతన్య హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశా, పొన్నలూరు జిల్లాపరిషత్ హైస్కూలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికలు), పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. జిల్లా విద్యా శాఖాధికారి పి.రమేష్ 8 పరీక్షా కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్క్వాడ్ బందాలు మొత్తం 77 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.మొదటి రోజు ఎలాంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదు.**యర్రగొండపాలెం :** యర్రగొండపాలెంలో నాలు పరీక్షా కేంద్రాల్లో పదవ



పరీక్షా కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

తరగతి పరీక్షలు నిర్వహించారు. గురుకుల పాఠశాలలో 199 మంది గానూ 199 మంది హాజరయ్యారు. నలంద ఉన్నత పాఠశాలలో 200 మందికి గాను 198 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 190 మందికి గానూఐ 188 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మందికి గానూ 217 మంది హాజరయ్యారు. మొత్తం 809 మందికి గాను 802 మంది విద్యార్థులయ పరీక్షకు హాజరయ్యారు. ఏడుగురు విద్యార్థులు గౌర్హజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఎస్ఐ కోటయ్య బందోబస్తును పర్యవేక్షించారు. **టంగుటూరు :** 10వ తరగతి పరీక్షల సందర్భంగా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ తెలిపారు. టంగుటూరులోని శ్రీ చైతన్య హై స్కూల్, మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **దర్శి :** పదో తరగతి పరీక్షా కేంద్రాలను డిఎస్పి నారాయణ స్వామిరెడ్డి తనిఖీ చేశారు. పరీక్షలు సందర్భంగా ఎలాంటి మాస్ కాపియింగ్ జరకుండా తగు చర్యలు తీసుకున్నట్లు ఎంఇఒ కాకర్ల రఘరామయ్య తెలిపారు. **కొండపి :** పదో తరగతి పరీక్షకు 558 మంది హాజరైనట్లు ఎంఇఒ కె.సురేఖ తెలిపారు. ముగ్గురు గైర్హాజరైనట్లు ఆమె పేర్కొన్నారు. **పెద్ద దోర్నాల :** మండలంలో పదవ తరగతి పరీక్షకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ మస్తాన్ నాయక్ తెలిపారు. మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 227 మందికి గానూ 224 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 180 మంది గానూ 180 మంది, రవీంద్ర హై స్కూల్లో 128 మంది విద్యార్థులు గాను 128 మంది, కేజీబీవీలో 103 మందికి గాను 103 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఇఒ తెలిపారు. **మర్రిపూడి :** 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఓ విద్యార్థి గైర్హాజరైనట్లు ఎంఇఒ రంగయ్య సోమవారం తెలిపారు. ఎస్ఐ పి అంకమ్మరావు తమ సిబ్బందితో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. **పొదిలి :** పదో తరగతి పరీక్షకు మొత్తం 928 మందికి గానూ 910 హాజరైనట్లు ఎంఇఒ శ్రీనివాసులు తెలిపారు. 18 మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును దర్శి డిఎస్పి నారాయణస్వామి రెడ్డి పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద పొదిలి ఎస్ఐ మల్లికార్జున, మర్రిపూడి ఎస్ఐ అంకమరావు, కెకమిగట్ల ఎస్ఐ దీపిక బందోబస్తు నిర్వహించారు. **శింగరాయకొండ :** 10వ తరగతి పరీక్షలకు మండలంలో ముగ్గురు విద్యార్థులు గైర్హజరైనట్లు తెలిపారు. మొత్తం 800 మంది విద్యార్థులకు గానూ 797 మంది పరీక్షకు హాజరయ్యారు. సిఐ దాచేపల్లి రంగనాథ్ ఎస్ఐ ఫిరోజా ఫాతిమా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎంఇఒ బి.శివన్నారాయణ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండల సర్వసభ సమావేశం ఎంపిపి గాయం సావిత్రి అధ్యక్షతన సోమవారం సాదాసీదాగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓసిలు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కష్టారావు, తహశీల్దారు హరిబాబు, సచివాలయ కన్వీనర్ మద్దు తిరపతయ్య, వైస్ ఎంపీపీలు కొదమల బెంజిమెన్, రుద్రపాటి శోభ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

ప్రజాశక్తి -దొనకొండ

ప్రభుత్వ భూమిని కొంత మంది వ్యక్తులు చదును చేసి ప్లాట్లు వేసి అమ్ముకుని జేబులు నింపుకోవాలని ప్రయత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు తహశీల్దారు కాలే వెంకటేశ్వరరావును గ్రామస్తులతో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణా మాట్లాడుతూ కస్తూరిబా గురుకుల పాఠశాలకు ఎదురుగా సర్వే నంబర్ 216లో సుమారు 4 ఎకరాల భూమి ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. కొందరు వ్యక్తులు ఈ భూమిని చదును చేసి ప్లాట్లు వేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. దీంతో స్పందించిన తహశీల్దారు విచారించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతు భరోసా కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-పెద్దారవీడు

టూర్ డైరీ కార్యక్రమంలో భాగంగా పెద్దారవీడు రైతు భరోసా కేంద్రాన్ని ఎఒ కె.బుజ్జిబాయి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రం పరిధిలో 2022-23 రబీ సీజన్‌కు సంబంధించి ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ పిఎం కిసాన్ ఇకెవైసి పెండింగ్ ఉన్న రైతులందరూ వెంటనే ఇకెవైసి చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు డి.ఆదిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

కనిగిరి : మండల పరిధిలోని ఏరువారిపల్లి పంచాయతీ అజీస్‌పురం వద్ద నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ డి. వెంకటయ్య ఆర్అండ్‌బి ఇఇ నాగేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఇఇ మాట్లాడుతూ సమస్యను పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

సైనికుల్లా పనిచేయాలి : ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో టిడిపి నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికొదిలి నిరంకుశపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సైనికుల ర్యాలీ

ప్రజాశక్తి-మార్కాపురం

కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న విధానంతో మాజీ సైనికులకు అన్యాయం జరుగుతుందని జై జవాన్ మాజీ సైనికుల సంఘం మార్కాపురం యూనిట్ అధ్యక్షుడు శీలం హరినారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సైనికులు సోమవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరినారాయణరెడ్డి మాట్లాడుతూ వన్ ర్యాంక్... వన్ పెన్షను విధానంలో మార్పులు చేయకపోతే మాజీ సైనికులు నష్టపోతారన్నారు. దేశ సేవలో కొనసాగిన వారికి అన్యాయం చేయడం సరికాదని ఢిల్లీలో మాజీ సైనికులు 43 రోజులుగా దీక్షలు చేపట్టినా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఢిల్లీ దీక్షలకు మద్దతుగా దేశ వ్యాప్తంగా ఆందోళన కొనసాగుతుందని తెలిపారు.



ర్యాలీలో పాల్గొన్న మాజీ సైనికులు

మార్కాపురంలోనూ ఆందోళన చేపట్టా మన్నారు. కేంద్రం వన్ ర్యాంక్... వన్ పెన్షను విధానంలో మార్పులు చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎంఎన్‌పి సమానత్వంగా అమలు జరగాలని, వికలాంగుల పెన్షను అందరికీ సమానంగా ఇవ్వాలన్నారు. వైద్య పెన్షను కూడా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వాకిచర్ల శేషసాయి, మాజీ సైనిక ఉద్యోగులు వీర నారీమణులు పాల్గొన్నారు.

5న వికలాంగులకు వైద్యశిబిరం

ప్రజాశక్తి-మార్కాపురం

అంగవైకల్యంతో బాధపడుతున్న వికలాంగుల కోసం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 5న నిర్వహిస్తున్న కృత్రిమ అవయవాల శిబిరాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక పూల సుబ్బయ్య కాలనీలోని వైసిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగవైకల్యంతో బాధపడుతున్న మార్కాపురం ప్రాంత వికలాంగుల కోసం కృత్రిమ అవయవాల ప్రత్యేక శిబిరాన్ని శ్రీ గురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ టెక్నీషియన్స్‌తో సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, పోలియో కారణంగా కాళ్లు, చేతులు దెబ్బతిన్న వారికి ఈ శిబిరం ఉపయోగపడుతుందన్నారు. ఈ వైద్యశిబిరంలో పాల్గొనే వికలాంగులందరికీ వైసిపి యువ నాయకుడు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వికలాంగుల సంఘం నాయకులు బోయపాటి రామయ్య, నడికట్టు రమణారెడ్డి, లుంజల శేఖర్, సయ్యద్ రహమాన్, విడుదల అశోక్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి రూ.5లక్షలు ఇవ్వాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

జగనన్న కాలనీ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుజ్జుల బాలిరెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని ముప్పాళ్లపాడు సచివాలయంలో అగ్రికల్చర్ అధికారి శారదకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం బాలిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో 32 లక్షల మందికి పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. గృహ నిర్మాణానికి ఒక్కొక్క లబ్దిదారులకు ప్రభుత్వం రూ.1.80 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆ నగదు సరిపోక గృహాలు నిర్మించేందుకు లబ్ధిదారులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. గృహాలు నిర్మించుకొనే ఆర్థిక స్తోమత లేక అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గృహాలు



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నిర్మించుకోక పోతే వారి పట్టాలు రద్దు చేస్తామని చెబుతున్నట్లు తెలిపారు. లబ్దిదారులకు ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసి ఇసుము, ఇసుక, ఇటుక ఉచితంగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచూటి రామయ్య, గూడూరి జక్రయ్య, గూడూరి వెంకటయ్య, గంగవరపు కొండయ్య, గోపాల్ రాచూటి సిద్ధయ్య పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవు తుందని 8వ వార్డు కౌన్సిలర్ దొడ్డ భాగ్యలక్ష్మి తెలిపారు. 8వ వార్డులోని 14,16 అంగన్‌వాడీ కేంద్రాల వద్ద సూపర్‌వైజర్లు బుజ్జి, రవికుమారి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్, పోషణ మాసం, అక్షరాభ్యాసం కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దొడ్డ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల కోసం రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారులను గుర్తించి వారికి బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు విజయ, రమాదేవి, పద్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

చిరుధాన్యాలలో పోషకాలు ఎక్కువ

కొరిశపాడు సిడిపిఒ కృష్ణకుమారి

ప్రజాశక్తి-పంగులూరు

చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారంలో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయని, అలాంటి ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్టు సిడిపిఒ కృష్ణకుమారి అన్నారు. సోమవారం ముప్పవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన, పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాగులు, కొర్రలు, సజ్జలు, మొదలైన చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని, వీటితో



ముప్పవరంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

తయారుచేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె చెప్పారు.


చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవచ్చో ఆమె అంగన్‌వాడీలకు, బాలింతలకు, గర్భిణులకు తెలియజేశారు. పోషణ్ పక్వాడా కార్యక్రమం ద్వారా, అంగన్‌వాడీలు అనేక రకాల ఆహార పదార్థాలు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మావతి, పద్మజ, ఇందిరమ్మ, ముప్పవరం అంగన్‌వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, సుధారాణి, ప్రసన్న కుమారి, శ్యామల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలానికి పన్నులు ఎలా వేస్తారు?

- ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్
- ఆర్‌డిఒకు ప్రజాసంఘాల నాయకుల వినతి


ప్రజాశక్తి-చీరాల

'ఆక్రమించడంలో తగ్గేదేలే' అంటూ ప్రజాశక్తి దినపత్రికలో ఇటీవల వచ్చిన కథనానికి ప్రజాసంఘాలు, చీరాల నియోజకవర్గ సాధన సమితి ప్రతినిధులు స్పందిస్తూ ఆర్డీవోను కలిసి సమస్యను వివరించారు. పట్టణ నడిబొడ్డులోని ప్రధాన రహదారి పొలిమేర రోడ్డులో మున్సిపాలిటీ స్థలంలో అడ్డదారిలో



ఆర్‌డిఒ సరోజినికి వినతిపత్రం అందిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అడ్డగోలుగా మూడు దుకాణాల నిర్మాణాలను చేపట్టారని, వాటికి మునిసిపల్ రెవెన్యూ అధికారులు కనీసం స్థలాన్ని పరిశీలించకుండా పులి వెంకటేశ్వర్లు, చుండూరు వెంకటస్వామిల పేరుతో పన్ను విధించడం వెనక ఆంతర్యం ఏమిటని చీరాల సాధన సమితి నాయకులు ప్రశ్నించారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి రక్షించాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చీరాల నియోకవర్గ సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమణదారుల చెరలో పడకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తపేట కుందేరులో కొందరు దళారులు స్థలాలను ఆక్రమించుకొని అమ్ముకాలు చేస్తున్నారని, అదేవిధంగా పొలిమేర రోడ్డులో ఏర్పాటు చేసిన మూడు దుకాణాలకు మున్సిపల్ అధికారులు పన్నులు విధించారని, ఏ ప్రాతిపదికన మున్సిపల్ రెవెన్యూ అధికారులు పన్నులు వేశారో ప్రజలకు బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను తిరిగి ఉన్నత అధికారులు పూర్తి విచారణ చేపట్టి ఆ భూములను సంరక్షించాలని కోరుతూ ఆర్డీవో సరోజినికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాలు మరియు నియోజకవర్గ సాధన సమితి ప్రతినిధులు శీలం రవికుమార్, గుమ్మడి ఏసురత్నం ఊటుకూరు వెంకటేశ్వర్లు గూడూరు శివరాం ప్రసాద్ ఎన్ బాబురావు, ఏ బాబురావు, బాల అంకమ్మరావు తన్నీరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎలిషాబాబు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బాధిత కుటుంబాలకు గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి-అద్దంకి: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం పట్టణంలోని రెండు బాధిత కుటుంబాలను పరామర్శించారు. అద్దంకి పట్టణంలోని నర్రవారిపాలెం వాసి పఠాబల హనుమంతరావు కాలం చేయగా ఆయన భౌతికకాయానికి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. పట్టణంలోని 8వ వార్డు శ్రీరాం కాలనీ రాచగిరి సుబ్బాయమ్మ ఇటీవల మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే వార్డువాసి, మునిసిపాలిటీ ఉద్యోగి నల్లపాటి వెంకట్రావు రెండు రోజుల క్రితం గుండెపోటుతో హఠాన్మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వెంకట్రావు మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా రావూరి చిన్న వెంకటేశ్వర్లు పక్షవాతం బారినపడడంతో వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. 6వ వార్డులో ఒబ్బినేని శేషారత్నం దశదిన కార్యక్రమం సందర్భంగా హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 7వ వార్డులోని గుర్రాలకాలనీ వాసి జ్యోతి రామకృష్ణ(29) గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి నివాసానికి వెళ్లి రామకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణంలోని 18వ వార్డులో అద్దంకి ఎలీషాబాబు దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళి అర్పించారు. జె పంగులూరు మండలం రేణింగవరం గ్రామంలో యల్లాల పెద్దిరెడ్డి కాన్సర్ బారినపడి మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బల్లికురవ మండలం ఉప్పుమాగులూరులో కొక్కెర గోపాలకృష్ణమూర్తి నిర్యాణానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

ఎన్నికలంటే జగన్‌కు భయం

రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నా మాట్లాడలేని దద్దమ్మ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-బాపట్ల: రాష్ట్రంలో ఎన్నికలంటే సీఎం జగన్‌కు భయమని, ముందస్తు ఎన్నికలకు వెళితే ముందుగా ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం బాపట్ల సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్ ఇంతవరకు పాత్రికేయులు సమావేశం నిర్వహించలేదని అన్నారు. పార్టీ నాయకుడు పేర్ని నాని మీడియా సమావేశాల్లో మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. 87 శాతం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఏకమైనా మమ్ములను ఏమి చేయలేవని మాట్లాడుతున్నారన్నారు. 87 శాతం మంది ప్రజలకు అండగా ఉంటే ఎన్నికలంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబును 175 సీట్లు పోటీ చేయాలని, పవన్ కళ్యాణ్ 175 సీట్లలో పోటీ చేయాలని పదేపదే పాట పాడటం ఎందుకన్నారు. ఉత్తరాంధ్రలో పట్టభద్రులు మాకు ఓటు వేస్తే రాజధాని విశాఖపట్నం ఉగాది నాటికి సీఎం ఇక్కడే కుర్చుంటారని ప్రచారం చేసినా ఉత్తరాది ఓటర్లు తిరస్కరించి చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళితే నీ పీడ ముందుగానే రాష్ట్రానికి వీడిపోతుందన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశావో చెప్పాలని రామకృష్ణ సీఎం జగన్‌కు చాలెంజ్ చేశారు. వ్యవసాయ రంగం, ఇరిగేషన్, పారిశ్రామిక రంగం, ఐటీ సెక్టారులో ఎక్కడ్కైన ఒక్క అభివృద్ధి కార్యక్రమమైన చేశావా? మీడియా సాక్షిగా వెళదమా అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలు ఏమి సక్రమంగా అమలు చేశావో చెప్పాలన్నారు. మద్యపాన నిషేదం దశలవారీగా అని అధికారంలో వచ్చిన తరువాత మద్యపానం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం తగ్గిందా పెరిగిందా సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి నాగాంజనేయులు, జిల్లా నాయకులు జెబీ శ్రీధర్ పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న మోపిదేవి వెంకట రమణారావు

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-రేపల్లె: మండలంలోని గంగడిపాలెం పంచాయతీ జొన్నవారిపాలెం స్కూల్ గ్రౌండ్‌లో మోపిదేవి రాజీవ్ యువ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు మాట్లాడుతూ తీరంలో క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో క్రీడాకారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా టోర్నమెంట్ నిర్వహణకు రూ.50 వేలను నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, గంగడిపాలెం, రాజుకాల్వ సర్పంచ్‌లు తిరుమలశెట్టి శివాజీ, తలశిల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవే పరమావధిగా..

వీరనారాయణ జీవనయానం

ప్రజాశక్తి-పంగులూరు

బ్యాంకు ప్రారంభమయ్యేది 10 గంటలకైతే, ఆయన 9.30 గంటలకే వచ్చి కూర్చుంటారు. పాత ఎక్స్ఎల్ వాహనం వేసుకొని, ఒక సంచిలో ప్యాడ్, పెన్ను, కొన్ని బ్యాంకు పత్రాలు అందులో వేసుకొని వచ్చి బయట కూర్చుంటాడు. బ్యాంకుకు వచ్చే వద్ధులు, నిరక్షరాస్యులు, రైతులు, పేదలను గమనించి, వారిని పిలిచి బ్యాంకులో ఏ పని కోసం వచ్చారని అడిగి, వారి పనిని తెలుసుకొని అందుకు అవసరమయ్యే పత్రాలను సంచి నుంచి తీసి, రాసి వారి చేత సంతకాలు చేయించి బ్యాంకులోకి పంపుతాడు. బ్యాంకుకొచ్చే ఖాతాదారులు, అందులోని కాయితాలు రాసేందుకు ఇబ్బంది పడకుండా, మరొకరిపై ఆధారపడకుండా, వారి సమయం వృథా కాకుండా చేస్తూ, అదే తన పనిగా ఖాతాదారుల సేవే పరమావధిగా భావిస్తూ, ఉచిత సేవలు అందిస్తుంటాడు పేర్ని వీరనారాయణ. పంగులూరు ప్రజలంతా 'పివి' అని అభిమానంగా పిలుచుకునే వీరనారాయణ, గత తొమ్మిది సంవత్సరాలుగా బ్యాంకు ముందు కూర్చుని ఖాతాదారులకు ఉచిత సేవలు చేస్తూ, అటు ఖాతాదారులతోనూ, ఇటు బ్యాంక్ అధికారులతో, ప్రజల తోనూ మన్ననలు పొందుతున్నాడు. వీరనారాయణ రైతు కుటుంబంలో పుట్టాడు. మొదటి నుంచి సేవా కార్యక్రమాలంటే ఆసక్తి గల వీరనారాయణ, రైతు ఉద్యమాలన్నా, సేవా కార్యక్రమాలన్నా మక్కువ. అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటాడు. బ్యాంకు ఖాతాదారుల ఇబ్బందులను గమనించిన ఆయన, వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉచితంగా సేవ చేయాలని



బ్యాంకు ఖాతాదారులకు ఉచిత సేవలు అందిస్తున్న పేర్ని వీరనారాయణ (ఇన్‌సెట్‌లో) వీరనారాయణ

నిర్ణయించుకుని సేవలందిస్తున్నాడు. మొదట్లో ఆయన చేసిన సేవలను గుర్తించిన బ్యాంక్ అధికారులు, ఆయనకు బ్యాంకులో ఒక టేబుల్, కుర్చీ, కొంత మెటీరియల్ ఇచ్చి ప్రోత్సహించారు. తరువాత వారు ఆ ప్రోత్సాహాన్ని నిరాకరించినా కూడా వీరనారాయణ మాత్రం తన సేవా కార్యక్రమాన్ని మానుకోలేదు. బ్యాంక్ బయట నేలపై కూర్చొని, ఖాతాదారులు పనులను పూర్తి చేస్తుంటాడు. ఎక్కడ ఎవరి దగ్గర పైసా ఆశించకుండా పనిచేస్తూ, ఈ సేవ తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని, ఓపిక ఉన్నంత వరకు ఈ సేవ కార్యక్రమాన్ని కొనసాగిస్తానని చెబుతున్నాడు. ఈ 68 ఏళ్ల వృద్ధ వీరనారాయణ ఎందరికో ఆదర్శం.



మాట్లాడుతున్న డాక్టర్ హేమప్రియ

గాలికుంటు సోకకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి-నిజాంపట్నం: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కూచినపూడి పశు వైద్యాధికారి డాక్టర్ హేమప్రియ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి, మార్చి, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో గాలికుంటు వ్యాధి సోకుతుందని తెలిపారు. వ్యాధి సోకినప్పుడు పశువులకు అధిక జ్వరం, గిట్టల మధ్య పుళ్ళు, సొంగ పడటం, వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వ్యాధి సోకితే పాడి రైతులకు పాల దిగుబడి తగ్గి నష్టం వాటిల్లుతుందని వివరించారు. వ్యాధిబారిన పడకుండా ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్ అందిస్తుందన్నారు. ప్రతి ఒక్క పశువుకు వ్యాక్సిన్ వేయించడం వలన గాలికుంటు వ్యాధి సోకకుండా అడ్డుకోవచ్చన్నారు. మార్చి 25 నుంచి ఏప్రిల్ 25 వరకు ఇంటింటికీ వెళ్లి వ్యాక్సిన్ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా జీవాలకు రైతులు ముందస్తు వ్యాక్సిన్ వేయించి వ్యాధి రాకుండా నివారించాలని తెలిపారు.



జేసీకి అర్జీ ఇస్తున్న డివైఎఫ్ఐ నేతలు

మెగా డిఎస్‌సి విడుదల చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మెగా డిఎస్‌సి 25వేల పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయకపోతే ఆందోళనలు ఉధతం చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్. బాబు హెచ్చరించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలలో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేసీ ఎం.అభిషిక్త్ కిషోర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెఎఫ్.బాబు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రతియేటా ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తామని నాడు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపాడు. నేడు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల గడుస్తున్నా నేటికీ ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదన్నారు. లక్షల మంది నిరుద్యోగులు బిఇడి, టిటిసి పూర్తి చేసి డిఎస్‌సి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. తక్షణమే 25 వేల పోస్టులతో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉపాధ్యాయ ఖాళీలపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు. కేవలం 771 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని మాట్లాడటం సరికాదన్నారు. 2022 డిసెంబర్ 14న పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌లో 50,677 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయనే వివరాలు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించిన విషయం గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టం 2020 , జీవో నెంబరు 84, 117 పేర్లతో పాఠశాలను విడగొట్టడం, మూసివేయడం, ఉపాధ్యాయ పోస్టులు కుదించడం తగదన్నారు. మూసి వేసిన పాఠశాలలను తెరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 33 పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేరని, 8958 పాఠశాలలు ఒకే టీచర్ తో నడుస్తున్నాయాని తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులు, ఉపాధ్యాయ నిష్పత్తి 1:30 ఉండాల్సింది ఉండగా 1:60 పెంచడం సిగ్గుచేటన్నారు. డిఇఒల నివేదికలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పి.కిరణ్,వి. కార్తిక్, వై.దానియేలు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పోషకాహార లోపం దూరం

- కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ - ఆహార పదార్థాల ప్రదర్శనశాల ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



ఆహార పదార్థాల ప్రదర్శనశాలను ప్రారంభిస్తున్న కల్టెర్ దినేష్ కుమార్

చిరుధాన్యాల వినియోగం ద్వారా పోషకాహారలోపం తలెత్తకుండా చూసుకోవచ్చని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. సంపూర్ణ పోషణ-ఇంటింటా వెలుగు నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం గత నెల 20 నుంచి ఈ నెల 3 వరకు చేపట్టిన పౌష్టికాహార పక్షోత్సవం ముగింపు సందర్భంగా మహిళాభివద్ధి-శిశుసంక్షేమ శాఖ, డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు, ఇతర పోషక పదార్థాలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనశాలను కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితానికి బాల్యం నుంచే పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ దిశగా బాలలు, గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. ఐక్యరాజ్య సమితి చిరుధాన్యాల విలువను గుర్తించి వీటి వినియోగాన్ని పెంచేలా ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వీటి సాగుకు, వినియోగాన్ని పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ విషయాలపై అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు, ఇతర ప్రభుత్వ విభాగాలు గత 15 రోజులుగా వివిధ స్థాయిలలో, వివిధ రూపాలలో ప్రజలకు అవగాహన కల్పించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను కలెక్టర్ ప్రత్యేకంగా రుచి చూశారు. కలెక్టర్ వెంట ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ బి.బాబూరావు, మెప్మా పీడీ రవికుమార్, సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ ఉషారాణి, ఇతర అధికారులు ఉన్నారు.

కలెక్టరేట్ లో ప్రత్యేక స్టాల్...

సేంద్రీయ పద్ధతులలో పండించిన పంటలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. సేంద్రీయ పద్ధతులలో కొత్తపట్నంలో సాగు చేసిన పంటలు, ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయశాలను కలెక్టరేట్‌లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రీయ కూరగాయలు, ఇతర ఉత్పత్తుల సాగు, విక్రయాలను పెంచేలా మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో సేంద్రీయ ఉత్పత్తుల విక్రయ స్టాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి. సుభాషిణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాకు ఏడాది పూర్తి

- జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు శూన్యం
- సమీక్షలతో కాలం వెళ్లదీస్తున్న అధికార యంత్రాంగం
- నిధుల లేమితో కుంటుపడిన అభివృద్ధి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఏర్పాటై నేటికి ఏడాది పూర్తయ్యింది. నిధుల లేమి కారణంగా అభివృద్ధి పనులు ముందుకు సాగలేదు. ఆరు నియోజకవర్గాల్లో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. సచివాలయాలు కేంద్రంగా పరిపాలన అంటూ గ్రామాల్లో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు,డిజిటల్ లైబ్రరీలు, పాల సేకరణ కేంద్ర భవన నిర్మాణాలకు రాష్ట ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా జిల్లాలోని 25 మండలాల పరిధిలోని 459 గ్రామ పంచాయితీలతో ప్రభుత్వ భవనాల



బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం



నిర్మాణంలో ఉన్న జిల్లా మెడికల్ కళాశాల భవనాలు

నిర్మాణాలను చేపట్టారు. గత 11 నెలలుగా ఆ భవన నిర్మాణాలకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. రహదార్లు అస్తవ్యస్తంగా మారాయి.మరమ్మతులకు అరకొర నిధుల విడుదల కారణంగా జిల్లాలో రవాణా వ్యవస్థ చిన్నాభిన్నంగా మారింది. సమస్యల పరిష్కారం, అభివృద్ధి అంతంతమాత్రం గానే ఉంది. పరిపాలన ప్రజలకు అందుబాటులోకి రాలేదు. సమీక్షలు, వీడియో కాన్పరెన్స్‌లు, పర్యటనలతో జిల్లా అధికారులు హడావిడి చేస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు అలాగే ఉన్నాయి.

అరకొరగా జిల్లా కార్యాలయ భవనాలు

పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట ప్రభుత్వం నూతనంగా బాపట్ల జిల్లాను ఏర్పాటు చేసింది. జిల్లా ఏర్పాటై ఏడాది పూర్తయినప్పటికీ మౌళిక సదుపాయాలు ఏర్పాటు కాలేదు.జిల్లా ఏర్పాటు అయ్యాక మానవ వనరుల కేంద్ర భవనాలు, క్వార్టర్లలోని జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేశారు. వాటిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదు. సరిపడా సిబ్బంది కూడా లేరు. అరకొర వసతులతోనే అధికారులు తమ విధులు నెట్టుకొస్తున్నారు. గతంలో నిర్మించిన ప్రభుత్వ క్వార్టర్లలో ఏర్పాటు చేసిన కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. చుట్టూ దట్టంగా పెరిగి ఉన్న చెట్లు, పుట్టల నుంచి పాములు, తేళ్ళు బయటకు వస్తున్నాయి. పాత క్వార్టర్ల కావడంతో స్లాబ్‌లు దెబ్బతిన్నాయి. వర్షం కురిస్తే భవనాలు ఉరుస్తున్నాయి. కొందరు అధికారులు స్లాబ్ తొలగించి రేకులు వేసుకుని సీలింగ్ ఏర్పాటు చేసుకొని విధులు నిర్వర్తిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయాలు వసతిగృహాల లో ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని జిల్లా కార్యాలయాలు మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లోని ఓ గదిలో ఏర్పాటు చేసుకొని టేబుల్, కుర్చి వేసుకుని విధులు నిర్వర్తిస్తున్నారు. ఫర్నిచర్ కూడా అందుబాటులోకి రాకపోవడంతో ఎవరికి వారే సమ కూర్చుకున్నారు. కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాల్లో మాత్రమే కొద్దిమేర సౌకర్యాలతో అందుబాటులో కొచ్చాయి. జిల్లా కార్యాలయ భవనాల కోసం స్థల సేకరణ చేయలేదు. జిల్లా సమగ్రాభివృద్ధి చెందాలంటే రవాణా, విద్య, వైద్యం, వ్యవసాయం,తాగునీరు వంటి రంగాలపై దృష్టి సారించాల్సి ఉంది. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం నిధులను మంజూరు చేయాలి. బాపట్ల, చీరాలలో ప్రాంతీయ వైద్యశాలలు ఉన్నాయి. అత్యవసర వైద్యసేవల కోసం గుంటూరు లేదా విజయవాడ వెళ్ళాల్సి వస్తుంది. బాపట్లలో రూ.550 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, 300 పడకలతో బోధనాసుపత్రి, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పనులు ఇంకా ప్రారంభదశ లోనే ఉన్నాయి. జిల్లా పరిధిలో విజయవాడ-చెన్నై జాతీయ రహదారి ఉంది. నార్కెట్‌పల్లి-అద్దంకి ఎక్స్‌ప్రెస్ హైవే ఉంది. వాడరేవు - పిడుగురాళ్ళ జాతీయ రహదారి ఉంది. ఈ రహదారుల్లో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయితే అత్యవసర చికిత్స కోసం అద్దంకి, మార్టూరు , పర్చూరుల్లో ఉన్న వైద్యశాలల్లో ట్రామాకేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు అమలుకు నోచలేదు. జిల్లా కేంద్రానికి రవాణా సదుపాయం అంతంత మాత్రంగా ఉంది. బాపట్లకు ప్రజలు సులభతరంగా వచ్చేందుకు వీలుగా నియోజకవర్గ కేంద్రాలు ముఖ్యమైన గ్రామాల మీదుగా ఆర్‌టిసి బస్సు సర్వీసులు నడపాలి. ఉద్యోగులు, ప్రజల సౌకర్యార్థం గుంటూరు, తెనాలి నుంచి బాపట్లకు నాన్‌స్టాప్ బస్సు సర్వీసులు నడపాల్సి ఉంది. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పంట పొలాలకు సాగు నీరందం లేదు. పంటకాలువలు, మురుగుకాలువల్లో తూడు కాడ పెరిగిపోయింది. కాలువల్లో పూడిక తీత పనులను చేపట్టలేదు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నిధులు లేక సమస్య కొన్నేళ్లుగా పరిష్కారానికి నోచలేదు.

పర్యాటక రంగం పై దృష్టి సారించాలి

బాపట్ల జిల్లా పర్యాటక రంగానికి అనుకూలమైంది.74 కిలోమీటర్ల సముద్రతీరం ఉంది.ప్రకృతి సిద్ధమైన మడ అడవులు ఉన్నాయి. సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్‌లు ఉన్నాయి. తీరంలోని ప్రభుత్వ భూముల్లో రీసార్టుల ఏర్పాటు చేశారు. దీంతో కొంత మేర ఆదాయం సమకూరుతుంది. వాయసేనకు చెందిన మ్యూజియం ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. వివిధ పార్కు నిర్మాణాల ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటే జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగే అవకాశం ఉంది.